మా కలం.. మీ గళం..


# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 93 | ఆదివారం | 14 - 09 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## ఏపీలో 14 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ




2లో..

## జిల్లాను ప్రగతి పథాన ముందంజలో నిలుపుతా

- అందరి సహకారంతో జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
- పాత్రికేయులతో కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరి
- సర్వ మత ప్రార్థనల నడుమ బాధ్యతల స్వీకరణ





(మన గళం,కర్నూలు కలెక్టరేట్) : ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ గా పనిచేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ గా నియమితులైన డా.ఏ.సిరి శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కర్నూలు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి జిల్లా కలెక్టర్ కు ఆశీస్సులు అందచేశారు. బాధ్యతలు స్వీకరించిన అనం తరం జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడం, జిల్లాలో త్రాగునీటి సమస్య ల పరిష్కారం, భూగర్భ జలాల పెంపు అంశాలపై కూడా దృష్టి పెడతామన్నారు.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ ద్వారా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే విద్యా రంగం అభివృద్ధి, ముఖ్యముగా గ్రామీణ ప్రాంతంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై కూడా దృష్టి పెడతామని, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మర మ్మతు పనులు ఏమైనా ఉంటే, వాటిని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు

2 లో..





ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా

## వైరస్ కలకలం

పెరుగుతున్న కేసులతో ఆసుపత్రులకు పెరుగుతున్న రోగుల తాకిడి

మన గళం, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం సృష్టిస్తోంది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతు ండటంతో ఆసుపత్రులు, క్లినిక్‌లు రోగులతో నిండిపోతున్నాయి. ముఖ్యంగా శీతాకాలం కావడంతో ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన

2 లో..

చారిత్రాత్మక ప్రాజెక్టును

## ప్రారంభించిన మోదీ



- రాష్ట్రంలో రూ.9,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం

మన గళం డెస్క్ : ఈశాన్య రాష్ట్రమైన మిజోరం అభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. రాష్ట్ర రాజధాని ఐజ్వాల్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించే అత్యంత కీలకమైన బైరబీ-సైరంగ్ రైల్వే లైన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ చారిత్రాత్మక పర్యటనలో భాగంగా ఆయన రాష్ట్రవ్యాప్తంగా రూ.9,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో, గువాహటి, అగర్తల, ఇటానగర్

2 లో..

రెచ్చగొట్టే వారిపై చట్టపరంగానే

## చర్యలు తీసుకోవాలి



మన గళం, అమరావతి : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి అశాంతిని కలిగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు, జనసేన, కూటమి శ్రేణులు అత్యంత అప్రమ త్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. రెచ్చగొట్టే ప్రకటనలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసే వారి ఉచ్చులో పడకుండా, చట్టపరమైన మార్గాల్లోనే ముందుకు వెళ్లాలని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ చానెళ్ల ముసుగులో కొందరు

2 లో..

# మర్యాదపూర్వక భేటీ

- సి.ఆర్.మీడియా అకాడమీ ఛైర్మెన్ ఆలపాటి సురేష్ కుమార్ ను కలిసిన డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర
- ఛైర్మెన్ కు ఘన సత్కారం





(మన గళం,కర్నూలు ఆర్.ఎస్.రోడ్) : ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర సి.ఆర్.మీడియా అకాడమీ ఛైర్మెన్ ఆలపాటి సురేష్ కుమార్ తో భేటీ అయ్యారు. నగరంలోని స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో శనివారం ఈ మర్యాదపూర్వక భేటీ జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర ఛైర్మెన్ ఆలపాటి సురేష్ కుమార్ కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం వారిద్దరి మధ్య జర్నలిస్టులకు సంబంధించిన సమకాలీన అంశాలపై చర్చ సాగింది.

తాజ్ ప్యాలెస్ హెూటల్‌కు

## బాంబు బెదిరింపు



మన గళం, న్యూఢిల్లీ : బాంబు బెదిరింపు మెయిల్స్ గత రెండు రోజులుగా కలకలం రేపుతున్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ హైకోర్టు కు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరి ంపు మెయిల్ చేశారు. ఆ ఘటనను మరువక ముందే

2 లో..

## అసత్య ప్రచారం ఆపండి



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంపై జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. ఈ విషయంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఆయన ఈరోజు ఒక లేఖ రాశారు. పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ వైసీపీ చేస్తున్న అసత్య ప్రచా రాన్ని తక్షణమే ఆపాలని ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు. పీపీపీ విధానానికి, ప్రైవేటీకరణకు మధ్య చాలా వ్యత్యాసం ఉందని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను పునరావృతం చేయకూడదన్న ఉద్దేశం తోనే తమ ప్రభుత్వం పీపీపీ విధానాన్ని ఎంచుకుందని తెలిపారు. "మీరు చేయలేని పనుల గురించి కూడా గొప్పలు చెప్పుకోవడం దారుణం.

2 లో..

మూడు రాజధానుల పేరుతో

## జగన్ డ్రామాలాడుతున్నారు

- విశాఖ ఉక్కు పరిశ్రమపై అపోహలు సృష్టిస్తున్నారని మాధవ్ మండిపాటు
- ప్రైవేటీకరణను భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్న మాధవ్

మన గళం, విశాఖపట్నం : విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో కొందరు పనిగట్టుకొని అపోహలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. కేంద్రం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్ పురోభివృద్ధి సాధిస్తోందని, ఈ మంచి విషయాన్ని ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. విశాఖలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

2 లో..



## జస్ట్.. 2 గంటల్లో హైదరాబాద్ నుంచి చెన్నైకి



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: దేశంలో బుల్లెట్ రైలు నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలో దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి బుల్లెట్ రైలు కారిడార్ కోసం సాధ్యాసాధ్యాల అధ్యయనం జరుగు తోంది. ఈ ప్రాజెక్ట్‌ను హైదరాబాద్-చెన్నై మార్గంలో

2 లో..

# ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం



జాగ్రత్తలు తీసుకోవాలని కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఇన్ ఫ్లుయెంజా-ఏ వైరస్‌కు చెందిన ఒక ఉపరకం. ఇది సాధారణంగా సీజనల్ ఫ్లూ, జలుబుకు కారణమవుతుంది. ఇది మన శ్వాసకోశ వ్యవస్థపై దాడి చేస్తుంది. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి చాలా వేగంగా వ్యాపిస్తుంది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో దీని వ్యాప్తి మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ వైరస్ సోకినవారిలో కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన జ్వరం, పొడి దగ్గు లేదా కఫంతో కూడిన దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం లేదా దిబ్బడ వంటివి ప్రధానంగా ఉంటాయి. వీటితో పాటు తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, నీరసం, అలసట వంటివి కూడా బాధిస్తాయి. కొందరిలో, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల్లో వాంతులు, విరేచనాలు కూడా కనిపించవచ్చు.

ఈ ఫ్లూ బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం, తరచూ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. ఫ్లూ లక్షణాలు ఉన్నవారికి దూరంగా ఉండాలి. సీజనల్ ఇన్ ఫ్లుయెంజా టీకా తీసుకోవడం వల్ల వైరస్ తీవ్రతను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ వైరస్ సోకితే, వైద్యుల సలహాతో పారాసెటమాల్ వంటి మందులు వాడాలి. పుష్కలంగా విశ్రాంతి తీసుకోవడం, నీరు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తాగడం వల్ల త్వరగా కోలుకోవచ్చు. సాధారణంగా 5 నుంచి 7 రోజుల్లో లక్షణాలు తగ్గుముఖం పడతాయి. అయితే, కొందరి విషయంలో ఈ వైరస్ ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, ఐదేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఏవైనా లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

# చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ

తర్వాత రైలు మార్గంతో అనుసంధానమైన నాలుగో ఈశాన్య రాజధానిగా ఐజ్వాల్ నిలిచింది. 51.38 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే ప్రాజెక్టు ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ మూడు కొత్త రైళ్లను కూడా జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో సైరంగ్-ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతా-సైరంగ్ ఎక్స్‌ప్రెస్ (వారానికి మూడుసార్లు), గువాహటి-సైరంగ్ ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా మిజోరంలో పర్యాటకం, వాణిజ్యం గణనీయంగా పుంజుకోవడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును రూ.8,070 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. 45 సొరంగాలు, 55 ప్రధాన వంతెనలతో ఈ మార్గం నిర్మాణం అత్యంత సవాలుగా సాగిందని ఆయన వివరించారు. 2014కు ముందు ఈశాన్య రాష్ట్రాల రైల్వే ప్రాజెక్టులకు కేవలం రూ.2,000 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం వచ్చాక ఆ నిధులను ఐదు రెట్లు పెంచిందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. రైల్వే ప్రాజెక్టుతో పాటు ప్రధాని పలు కీలక రహదారులకు కూడా శంకుస్థాపన చేశారు. ఐజ్వాల్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రూ.500 కోట్లతో నిర్మించనున్న ఐజ్వాల్ బైపాస్ రోడ్, అలాగే తెన్జాల్-సియాల్‌సుక్, ఖాన్‌కాన్ -రొంగురా రహదారుల పనులకు శ్రీకారం చుట్టారు. వీటితో పాటు, ఐజ్వాల్‌లోని మువాల్‌ఖాంగ్‌లో ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్‌కు, క్రీడాభివృద్ధి కోసం ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ హాల్‌కు, రెండు రెసిడెన్షియల్ పాఠశాలలకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు మిజోరం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తాజ్ ప్యాలెస్ హోటల్‌కు బాంబు బెదిరింపు

మధ్యాహ్నం బాంబే హైకోర్టు కు కూడా అదే తరహా మెయిల్ వచ్చింది. బాంబులతో కోర్టును పేల్చేస్తామని పేర్కొన్నారు. కానీ పై రెండు ఘటనల్లో కూడా అవి ఆకతాయిలు చేసిన బెదిరింపు మెయిల్స్ అని పోలీసుల విచారణలో తేలింది. భద్రతా సిబ్బంది బాంబ్ స్క్వాడ్స్‌తో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి బాంబులు లభ్యం కాలేదు. ఇవాళ ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌కు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని తనిఖీలు చేయగా ఎలాంటి బాంబు దొరకలేదు. దాంతో అది కూడా ఆకతాయి మెయిలేనని ఢిల్లీ పోలీసులు నిర్ధారించారు.



# జస్ట్.. 2 గంటల్లో హైదరాబాద్ నుంచి చెన్నైకి



నిర్మించనుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుండి చెన్నైకి రైలులో వెళ్లడానికి దాదాపు 12 గంటల సమయం పడుతుంది. అయితే ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ పూర్తయితే.. ఈ ప్రయాణ సమయం కేవలం 2 గంటల 20 నిమిషాలకు తగ్గుతుంది. ఈ ప్రాజెక్ట్ కోసం రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ అయిన %=xజుూ% సాధ్యాసాధ్యాల అధ్యయనం నిర్వహిస్తోంది. ఇందులో ట్రాఫిక్ విశ్లేషణ, డిమాండ్ అంచనాలు, సర్వేలు వంటివి ఉంటాయి. అనంతరం ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా ఇదే సంస్థ తయారు చేయనుంది.

దక్షిణ భారతదేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కోసం సర్వే ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ రైలు నెట్‌వర్క్ దక్షిణ భారత్‌లోని నాలుగు ప్రధాన నగరాలైన హైదరాబాద్, చెన్నై, అమరావతి, బెంగళూరులను కలుపుతుందని ఆయన అన్నారు. విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నాలుగు నగరాల పరిధిలో 5 కోట్లకు పైగా జనాభా ఉందని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటని అన్నారు. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ ఈ ప్రాంత ఆర్థిక వృద్ధికి, కనెక్టివిటీకి గణనీయంగా తోడ్పడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా మరిన్ని బుల్లెట్ రైలు మార్గాలను నిర్మించాలని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రణాళికలు రచిస్తోంది. గతంలో జాతీయ రైలు ప్రణాళిక హై స్పీడ్ రైలు నెట్‌వర్క్ అభివృద్ధి కోసం పలు మార్గాలను ప్రస్తావించింది. అందులో ఢిల్లీ - వారణాసి, ఢిల్లీ - అహ్మదాబాద్, ముంబై - నాగ్‌పూర్, ముంబై - హైదరాబాద్, చెన్నై - మైసూర్, ఢిల్లీ - అమృత్‌సర్, వారణాసి - హౌరా వంటివి ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు దేశ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి.

# జిల్లాను ప్రగతి పథాన ముందంజలో నిలుపుతా



తీసుకుంటామన్నారు.. రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మేలు జరిగేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తదనంతరం నూతన కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలతో జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. మంత్రి టి.జి.భరత్ ను కలిసిన కలెక్టర్ : కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరి రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని స్థానిక సంకల్ బాగ్ లో ఉన్న మంత్రి నివాసంలో కలెక్టర్ మంత్రిని కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

# మూడు రాజధానుల పేరుతో జగన్ డ్రామాలాడుతున్నారు



విశాఖలోని రైల్వే మైదానంలో 'సారథ్యం' భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. కడప నుంచి ప్రారంభమైన సారథ్యం యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై పీవీఎన్ మాధవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మూడు రాజధానుల పేరుతో జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడి, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను కూడా దారి మళ్లించిందని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ఇది అన్ని దేశాల్లోనూ జరుగుతున్న ప్రక్రియేనని అన్నారు. స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని తొలుత కోరింది బీజేపీయేనని ఆయన గుర్తుచేశారు. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్ట్, అమరావతి రాజధాని నిర్మాణం పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని మాధవ్ తెలిపారు. అలాగే, ఈ నెల 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటించనున్నారని ఆయన వెల్లడించారు.

# రెచ్చగొట్టే వారిపై చట్టపరంగానే చర్యలు తీసుకోవాలి


కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పవన్ ఆరోపించారు. ఇలాంటి కుయుక్తులతో సమాజంలో అభద్రతను సృష్టించే వారి నైజాన్ని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. ఆవేశాలకు లోనై ఘర్షణలకు దిగితే కుట్రదారుల లక్ష్యం నెరవేరుతుందని, కాబట్టి సంయమనం పాటించాలని ఆయన సూచించారు. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని పవన్ పేర్కొన్నారు. ఓ యూట్యూబ్ చానెల్ లో ఒక వ్యక్తితో ఉద్దేశపూర్వకంగా అభ్యంతరకర భాషలో మాట్లాడించి, దానిని ప్రచారం చేయడం వెనుక ఉన్న దుష్ట ఆలోచనను గ్రహించాలన్నారు. దీనిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ముందుకెళ్లాలే తప్ప, తొందరపడి ఘర్షణలకు దిగితే సమస్య మరింత జటిలమవుతుందని ఆయన విశ్లేషించారు. ఇలాంటి పరిస్థితులను ఆసరాగా చేసుకుని నాయకులు బయటకు వచ్చి ప్రజలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలని పార్టీ నాయకులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారికి నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని స్పష్టం చేశామన్నారు. విశ్లేషకులు, సోషల్ మీడియా ముసుగులో రెచ్చగొట్టే వారితో పాటు, వారి వెనుక ఉండి వ్యవస్థీకృతంగా కుట్రలు చేసే వారిపై కూడా భారత న్యాయ సంహిత ప్రకారం ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయించాలని జనసేన, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. దుష్ప్రచారాలను ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్ధంగానే తిప్పికొడదామని పవన్ కల్యాణ్ అన్నారు.

# అసత్య ప్రచారం ఆపండి

ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి, మెడికల్ కాలేజీలపై తప్పుడు ప్రచారానికి స్వస్తి పలకాలి" అని వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు నిర్మించామని చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవమని సత్యకుమార్ ఆరోపించారు. రూ. 8,480 కోట్ల అంచనాలతో 17 కాలేజీలను ప్రతిపాదించినా, కేవలం రూ. 1,451 కోట్ల విలువైన బిల్లులు మాత్రమే చెల్లించారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, వైసీపీ హయాంలో నిర్మించిన కాలేజీల్లో కనీసం అడ్మిషన్లు కూడా సాధించలేకపోయారని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియపై దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ఈ అంశంపై తాను ఇచ్చిన వివరణకు జగన్ స్పందించాలని ఆయన సవాల్ విసిరారు.



# ఏపీలో 14 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ




మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో 14 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించగా మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి ఐపీఎస్‌లను బదిలీ చేశారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీగా ఉమామహేశ్వర్ ను నియమించారు. జిల్లా ఎస్పీగా అజిత వేజెండ్ల, తిరుపతి జిల్లా ఎస్పీగా సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్ కునుబిలి, కడప జిల్లా ఎస్పీగా నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీగా సునీల్ షెరాన్, విజయనగరం జిల్లా ఎస్పీగా ఏఆర్ దామోదర్, కృష్ణా జిల్లా ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీగా వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీగా డి. కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు, చిత్తూరు జిల్లా ఎస్పీగా తుషార్ డూడి, శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్‌కుమార్‌ను నియమించారు.

ఆదివారం
14 - 09 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి




మనగళం, కర్నూలు సిటీ : విద్యార్థి దశ నుంచే ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని సెట్కూరు సీఈఓ డాక్టర్ కె.వేణుగోపాల్ సూచించారు. ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన సర్వీసుల శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో కల్లూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, నందు ప్రథమ చికిత్స పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ మాట్లాడుతూ ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం సెప్టెంబర్ రెండవ శనివారం నాడు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారన్నారు . ప్రాణాలను రక్షించడంలో ప్రథమ చికిత్స యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. ప్రయోగశాలలో కలిగేటువంటి ప్రమాదాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స విధానాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఉలిందకొండ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రథమ చికిత్స అనేది వైద్య సహాయం అందే వరకు, ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి లేదా అస్వస్థతకు గురైన వ్యక్తికి తక్షణమే అందించే సహాయం అన్నారు. ఇది ఒకరి ప్రాణాన్ని కాపాడటానికి, వారి పరిస్థితి మరింత దిగజారకుండా నిరోధించడానికి లేదా కోలుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు. ఉలిడందకొండ పీ.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రమాదాలు ఎప్పుడైనా... ఎక్కడైనా జరగవచ్చునని, మనకు ప్రథమ చికిత్స గురించి అవగాహన ఉంటే, క్షతగాత్రుల ప్రాణాలను కాపాడవచ్చునని చెప్పారు. ప్రమాదాలు జరిగినపుడు గాయం అయినచోట చల్లని నీటితో 10 నిమిషాలు ఉంచాలని, గాయాల నుంచి రక్తస్రావాన్ని ఆపడానికి బ్యాండేజీలను ఉపయోగించాలని, శుభ్రమైన గుడ్డతో గాయం అయినచోట గట్టిగ అదిమి పట్టడడం ద్వారా ద్వారా రక్త స్రావాన్ని ఆపగలుగుతామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ లావణ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

– ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉద్యోగాల కోసం వచ్చిన యువతీ యువకులతో మాట్లాడి చదువు, ఉద్యోగాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు బాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. జాబ్ మేళాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక కరువు, వలసలతో వెనుకబడిన కర్నూలు జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందబోతుందన్న ఆయన, ఓర్వకల్లు వద్ద డ్రోన్ హబ్ తో పాటు సెమి కండక్టర్ లు త్వరలో ఏర్పాటు కాబోతున్నాయని పేర్కొన్నారు.

# క్రాంతి నాయుడిని కలిసిన దుర్గా ప్రసాద్



మనగళం, కర్నూలు సిటీ : ఏపీవీబీఎస్ రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడిని శనివారం ఏపీవీబీఎస్ రాష్ట్ర సెక్రటరి, లోకేశ్వర కన్స్ట్రక్షన్స్ అధినేత బోయ వాల్మీకి దుర్గా ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సెక్రటరి గా నియమించిన సందర్భంగా క్రాంతి నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా బోయ వాల్మీకి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ బోయ, వాల్మీకుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. జిల్లా కేంద్రం నంద్యాలలో త్వరలో కార్యాలయాన్ని ప్రారంభిస్తానని చెప్పారు.

# రాయల్ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా హిందీ దినోత్సవం




మనగళం, కర్నూలు సిటీ : స్థానిక నబీనగర్ లోని రాయల్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా హిందీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ యాకుబ్ హిందీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. హిందీ నేర్చుకోవడం వలన భారతదేశ సంస్కృతి గురించి చాలా బాగా అర్థం చేసుకొవచ్చున్నారు. స్కూల్ కరెస్పాండెంట్ ఇషాక్ వల్లి హిందీ భాష కేవలం మార్కుల కోసం కాకుండా నేర్చుకోవడం వలన ఉద్యోగ వ్యాపార రంగంలో ఎక్కడైనా జీవించవచ్చని చెప్పారు. హిందీ ఉపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ హిందీ భాష మన దేశ సంస్కృతి సభ్యతకు చిహ్నాం అన్నారు. సెప్టెంబర్ 14న హిందీ దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు శ్రీదేవిని సన్మానించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హిందీ ఉపాధ్యాయులు హుస్సేన్ బాషా, చాందిని, రిజ్వానా, రషీదా, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి




– సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్

మనగళం, కర్నూలు సిటీ : కార్పొరేట్, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే సీతారాం ఏచూరికి అర్పించే ఘనమైన నివాళి అని సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పేర్కొన్నారు. సీపీఎం పూర్వపు ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా వర్తమాన రాజకీయాలు - సీపీఎం వైఖరి అనే అంశంపై ఆ పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఏ గఫూర్ గారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి భారత రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహించారన్నారు. దేశంలో రాజకీయ పార్టీలన్నీ ఒకే వేదికపై వచ్చేలాగా కృషి చేసిన విషయంలో మొదటి వ్యక్తి సీతారాం ఏచూరి అని ఆయన కొనియాడారు. సీతారాం ఏచూరి . చిన్ననాటి నుండే అభ్యుదయ భావాలకు ప్రభావితమై విద్యార్థి సంఘాల్లో చేరి దేశంలోనే ప్రముఖ జేఎన్ యూ యూనివర్సిటీకి వరుసగా మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి అని గుర్తు చేశారు. యూనివర్సిటీ సమస్యలపై అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఇంటిముందు బైఠాయించి ఆమె బయటకు వచ్చి సమాధానం చెప్పే వరకు అక్కడే కూర్చుని ఆ సమస్య పరిష్కారం అవ్వడానికి కృషిచేసిన ఏకైక వ్యక్తి సీతారాం ఏచూరి అని ఆయన తెలిపారు. బీజేపీ మతోన్మాదాన్ని ఎదుర్కోకపోతే భారతదేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్తుందని సీతారాం చెప్పేవాడని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా నరేంద్ర మోడీకి ఊడిగం చేసే ప్రభుత్వాలు ఉండడం వల్ల ప్రజలకు కూడా నష్టం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. బాబు, జగన్, పవన్ ముగ్గురు ఏకమై రాష్ట్రాన్ని నరేంద్ర మోడీ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, ప్రతిపక్షమే లేని స్థితిలో ఈ రాష్ట్రం ఉందని గఫూర్ అసహనం వ్యక్తం చేశారు. సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జి రామకృష్ణ, అలివేలమ్మ, నగర నాయకులు ఎం విజయ్ నర్సింలు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం

– అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా. సిరి





మనగళం, కర్నూలు కలెక్టరేట్ : సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా. సిరి జిల్లా అధికారులతో పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు కలెక్టర్ గా ఫస్ట్ పోస్టింగ్ అని తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ లుగా నియమితులైన వారందరితో ముఖ్యమంత్రి మాట్లాడారని, జిల్లాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చి దిద్దాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజలకు మేలు జరిగే విధంగా, సంక్షేమాన్ని అందించే విధంగా,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులు, ఆర్టీఐ అంశాల్లో అలసత్వం వహించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో వేగం ముఖ్యం అని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరం అని, ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా పని చేద్దామన్నారు. సానుకూల దృక్పథంతో, సంతోషకర వాతావరణంలో, స్మార్ట్ గా పని చేద్దామని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులు పరిచయం చేసుకుని, పుష్పగుచ్ఛాలు అందించి కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డీఆర్ఓ వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సప్ప



మనగళం, కర్నూలు సిటీ : ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గా నర్సప్ప ను ఎంపిక చేసినట్లు ఏపీజేఎఫ్ రాష్ట్ర నాయకులు కె హరినాథ్ రెడ్డి, కె మధు సుధాకర్, ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఎండి ఫరూక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, సాయికుమార్ నాయుడు, సామేలు, శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని నియోజకవర్గం లో ఏపీజేఎఫ్ కమిటీల నియమాలను ఏర్పాటులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సప్పను జిల్లా కమిటీ ఏకగ్రీవంగా తీర్మా నం చేసి ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.

# 15న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సెప్టెంబర్ 15వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రం కర్నూలుతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ కేంద్రంలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ఉంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చన్నారు. అదేవిధంగా మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వీ డాట్ ఇన్ వెబ్సైట్ లోనూ బాధితులు తమ అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# బూడిదపాడు గ్రామానికి చెందిన వంగూరు నగేష్ అనారోగ్య చికిత్సకు అయిన ఖర్చును అందజేసిన కోడుమూరు ఎమ్మెల్యే



మన గళం గూడూరు : కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన వంగూరు నగేష్ అనారోగ్య కారణాలవల్ల హాస్పిటల్ లో చికిత్స చేసుకున్నారు అనంతరం ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున వారు సహాయం కోసం కోడుమూరు ఎమ్మెల్యేని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అప్లై చేసుకున్నారు వంగూరు నగేష్ చికిత్సకు అయిన ఖర్చు మొత్తమును శనివారం రోజు 36,795 రూపాయల చెక్కును వంగూరు నగేష్ అందజేశారు ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడమే మా లక్ష్యం అని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఎమ్మెల్యే ఇచ్చిన చెక్కును తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు సీఎం నారా చంద్రబాబు నాయుడుకు మరియు డి విష్ణువర్ధన్ రెడ్డికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

# క్లీన్ అండ్ గ్రీన్ సిటీపై విస్తృత ప్రచారం చేయండి

- ప్రజలను చైతన్య పరచండి
- ప్రతిభ కనబరిచిన వారికి "రెస్పాన్సిబుల్ సిటిజన్" అవార్డు
- నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చేందుకు ప్రజల్లో చైతన్యం కలిగేలా సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. శనివారం నగరపాలక కార్యాలయంలో సామాజిక మాధ్యమాల ప్రభావితులతో ( సోషల్ మీడియా ఇన్ఫ్లెన్సర్లు) సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కలిగించడానికి విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత బలపరిచేందుకు "వియ్ ఫర్ కర్నూలు" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. ప్రజల్లో చైతన్యం పెంచేలా సామాజిక మాధ్యమాల ప్రభావితులు వినూత్నమైన, ఆకర్షణీయమైన పోస్టులను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. రాబోయే 100 రోజుల్లో సరికొత్త ఆలోచనలతో ప్రజలను చైతన్యపరుస్తున్న ప్రభావితులను "రెస్పాన్సిబుల్ సిటిజన్" అవార్డును ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందజేస్తామన్నారు. తర్వాత అలాంటి వారిని మరింత ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. నగరాన్ని శుభ్రంగా, హరితంగా మార్చేందుకు ఇన్ఫ్లూయెన్సర్ల పాత్ర కీలకమన్నారు. ఇన్ఫ్లూయెన్సర్లు గుర్తించే సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. అలాగే నగరంలో రూ.88 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిపై ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. బలమైన ప్రచారంతో యువతను ప్రేరేపించి, కొంత ఆలస్యమైనా లక్ష్యాలను చేరుకోగలమని చెప్పారు. కర్నూలును ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దడంలో అందరూ కలసి కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఇటీవల రెండు నెలల్లో అమలు చేసిన సంస్కరణల్లో ఓపెన్ ఫోరం, సి అండ్ డి వేస్ట్ మేనేజ్మెంట్, నైట్ శానిటేషన్, ఓపి విభాగం ఏర్పాటు, ఫీల్డ్ లెవెల్ మానిటరింగ్ కోసం నోడల్ ఆఫీసర్ల నియామకం వంటి అంశాలు ఉన్నాయని చెప్పారు. నగరంలో దాదాపు రూ.124 కోట్ల పెండింగ్ రెవెన్యూ వసూళ్లు ఉన్నాయని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించేలా ప్రత్యేక ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రభావితులు అఖిల్, అమీన్, కోమల్, నవీన్ రెడ్డి, రాఘవేంద్ర, సూర్యప్రకాష్, అక్బర్, సురేష్, నితిన్, సాయినాథ్, రషీద్, రాజేష్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## బుధవార పేటలో పర్యటించిన ఉండవల్లి శ్రీదేవి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగర పరిధిలోని బుధవార పేటలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి పర్యటించారు. కాలనీ నాయకుల విన్నపం మేరకు బుధవారపేట లో 15 వ వార్డులో పర్యటించిన ఆమె వివిధ సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాల లేకపోవటం వలన స్థానికంగా ఉండే నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకోవటానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని దళిత నాయకులు ఉండవల్లి శ్రీదేవికి తెలిపారు. కలెక్టర్ కార్యాలయం వెనుకవైపు ఉన్న ఇందిరా గాంధీ మెమోరియల్ హైస్కూలులో విద్యార్థుల సంఖ్య పెరిగిపోవడంతో కొత్తగా విద్యార్థులను చేర్చుకోవడం లేదన్నారు. అదేవిధంగా స్థానికంగా వీధిలో ఉన్న ఇందిరా ప్రియదర్శిని ఎలిమెంటరీ స్కూల్ (తోటబడి), గుడ్ షాపర్డ్ ఎలిమెంటరీ స్కూల్ (చర్చి బడి), ఆది ఆంధ్ర అప్పర్ ప్రైమరీ స్కూల్ మూతబడటం వలన దూర ప్రాంతలలో ఉన్న మున్సిపల్ హైస్కూలు, టౌన్ మాడల్ హైస్కూలు కు ఇక్కడి పిల్లలు వెళ్లలేక మధ్యలోనే స్కూలు మానేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న దామోదరం సంజీవయ్య పార్క్ ఏర్పాటు చేయగా మిగిలిన కుడివైపున ఉన్న ఖాళీ స్థలంలో స్కూలు భవనం ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి టీజీ భరత్ ను కోరగా సానుకూలంగా స్పందించారని నాయకులు గుర్తు చేశారు. బుధవారపేట లో నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకోవటానికి స్కూలు ఏర్పాటుకు తమవంతుగా సహకారం అందించ వలసిందిగా ఆమెను నాయకులు కోరారు.

## అంగన్వాడీలు పోరాటాలకు సిద్ధం కావాలి



మనగళం, కర్నూలు సిటీ : సమ్మె కాలపు హామీల అమలు, భారమైన యాపుల రద్దు కోసం ప్రభుత్వాలపై అంగన్వాడీలు పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, గౌరవా ధ్యక్షులు పి.నిర్మలమ్మ పిలుపునిచ్చారు. ఆ యూనియన్ 10వ జి ల్లా మహాసభలు కేకే భవన్ లో రేణుకమ్మ, వరలక్ష్మి,జ్యోతి అధ్య క్షతన నిర్వహించారు. ముందుగా యూనియన్ జెండాను గౌరవాధ్యక్షురాలు పి.నిర్మల జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసీడీఎస్ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు అవుతుందని, ఈ కాలంలో ప్రభుత్వాలు ఈ స్కీమ్ ను నిర్వీర్యం చేయటానికి అనేక ప్రయత్నాలు చేశాయని విమర్శించారు. దేశంలో ఆకలి చావులు పెరుగుతున్నా స్కీమ్‌ను బలోపేతం చేయడానికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. ఏటా బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తుందని, బిల్లులు సకాలంలో విడుదల చేయట్లేదన్నారు. అంగన్‌వాడీల కు కనీస వేతనాలు కూడా ఇవ్వ ట్లేదన్నారు. ప్రధాని మోడీ 2014 ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీల వేతనాలు పెంచుతామని, ఐసీడీఎస్‌ను బలోపేతం చేస్తా మని వాగ్దానం చేశారని, మూడు సార్లు అధికారంలోకి వచ్చినా చిల్లి గవ్వ పెంచలేదని,పథకానికి బడ్జె ట్‌లో కేటాయింపులు తగ్గించారని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్య దర్శులు పి.యస్. రాధాక్రిష్ణ, అం జిబాబు మాట్లాడుతూ దేశంలో మాతా శిశు మర ణాలు, ఆకలి చావులు, నిరుద్యోగం పెరుగుతుం టే అచ్చేదిన్ అంటూ ప్రచారం చేస్తున్నార న్నారు. ఐసీడీఎస్ ద్వారా పేద గర్భిణులు, బాలింత లు, పిల్లలకు ఎంతో మేలు జరిగిం దని అనేక నివేదికలు స్పష్టం చేశాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈ పథకం బలోపేతానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్య లు పరిష్కారం కావాలంటే పోరా టం తప్పా మరో మార్గం లేదన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ నివేదిక ప్రవేశపెట్టారు. జిల్లా లో అంగన్‌వాడీ హెల్పర్ ప్రమోష న్లు ఏడాదిన్నర కాలంగా పక్కన పెడితే యూనియన్ సుదీర్ఘ పో రాట ఫలితంగా సాధిం చుకున్నామన్నారు. మహా సభలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు రూ.26వేల ఇవ్వాలని, ఐసీడీఎస్‌ను బలోపేతం చేయాలని, అంగన్ వాడీ లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, యాప్‌ల పనిభారం తగ్గించాలని పలు తీర్మానాలు ఆమోదించారు. మహాసభ లో నాయకురాళ్లు శైలజ, ప్రభావతి, బాల దరగమ్మ, పద్మ, బాల రంగమ్మ, వరాలమ్మ, కృష్ణవేణి, సుజాత, సీఐటీయూ నగర నాయకులు కే ప్రభాకర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరిని స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ కు ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలి

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



మనగళం, కర్నూలు సిటీ : సమాజానికి మంచిచేసే వార్తలు రాయాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ విలేకరులకు సూచించారు. మౌర్య హెూటల్ లోని పరిణయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సి ఆర్ ప్రెస్ అకాడమీ మరియు ఏపీడబ్ల్యూజే సంయుక్తంగా శనివారం కర్నూలు జిల్లా విలేకరుల పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఏ ఐ వంటి సాంకేతికత పరిజ్ఞానం అందుబాటు లోకి వచ్చిందని, దీనిని జర్నలిజం రంగంలో వినియోగించుకొని సమాజాభివృద్ధికి తోడ్పడేలా సమాచారాన్ని అందించాలని కోరారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం చాలా మంచి విషయం అని, యువ జర్నలిస్టులకు అనుభవం కలిగిన జర్నలిస్టులచే జర్నలిజం తరగతులు నిర్వహించడం వల్ల వృత్తిలో మెరుగుదల సాధించగలుతారని తెలిపారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా లో ఇబ్బడి ముబ్బడిగా సమాచారం ఉంటోందని, అందులో కొంత అవాస్తవాలు కూడా ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు మంచి సమాచారాన్ని అందించాలని మంత్రి సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మీడియా అకాడమీ ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జర్నలిజంలో నాణ్యతను పెంచడానికి ఏర్పాటు చేశారని తెలిపారు. 2014 లో రాష్ట్రం రెండు గా విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలకు మీడియా అకాడమీ లు ఏర్పడ్డాయని, విశాలాంధ్ర పత్రిక లో దాదాపు 30 సంవత్సరాలు పైగా జర్నలిస్ట్ గా పనిచేసిన దివంగత చక్రవర్తుల రాఘవాచారి పేరుతో సీఆర్ మీడియా అకాడమీ గా పేరు మార్పు చేసి జర్నలిస్టులకు మెలకువలు అందించడం జరుగుతోందన్నారు. షేక్ కరీముల్లా బృందం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం డెస్క్ కో ఆర్డినేషన్ అంశంపై కర్నూలు ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇంచార్జి నవీన్ నాయుడు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఏఐ ట్రైనర్ విజయ్ కుమార్ శిక్షణ ఇచ్చారు. సమావేశంలో సీఆర్ మీడియా అకాడమీ సెక్రటరీ మణిరామ్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఉపాధ్యక్షులు కొండప్ప, జాతీయ సభ్యులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల లీజు నిర్ణయాన్ని రద్దు చేయాలి



మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 4, 2025న చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో 17 కొత్త వైద్య కళాశాలలలో పదింటిని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించడం సమంజసం కాదని పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండీ రఫీ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ వైద్య కళాశాలల లీజు నిర్ణయాన్ని రద్దు చేయాలని కూటమి సర్కార్ ను డిమాండ్ చేశారు. ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం ద్వారా 1500 ఎంబీబీఎస్ సీట్లు ప్రభావితమవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ కోటాను 50% తగ్గించి, 50% సీట్లను మార్కెట్ రేట్లతో విక్రయించడం వల్ల ఫీజులు అమాంతం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వం నాబార్డ్ నిధులతో రూ. 8500 కోట్లతో 17 కళాశాలల నిర్మాణానికి చొరవ తీసుకున్నప్పటికీ, 2023లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 5 కళాశాలలు మాత్రమే ప్రారంభమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం 2024లో పులివెందులను తిరస్కరించి, 80% నిర్మాణం పూర్తైన 10 కళాశాలల్లో ఎంబిబిఎస్ సీట్లను రద్దు చేయమని ఎన్ఎంసికి లేఖ రాసిందన్నారు. ఇది పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం జీవో 107, 108 ద్వారా సెల్ఫ్-ఫైనాన్స్ కోటాను ప్రవేశపెట్టి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిందన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఈ జీవోలను 100 రోజుల్లో రద్దు చేసి, 100% సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశఆరు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలను విస్మరించారని ధ్వజమెత్తారు. 2027-28 నాటికి మదనపల్లె, ఆదోని, మార్కాపురం, పులివెందుల కళాశాలలను పిపిపిలో ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఫీజులు ఏడాదికి రూ. 8 లక్షల వరకు, ఎంబిబిఎస్ కోర్సుకు అరకోటి రూపాయల వరకు ఖర్చవుతాయన్నారు. అదే ప్రభుత్వ కళాశాలలైతే రూ.5 లక్షలతో సరిపోతుంది. ప్రభుత్వం పారదర్శకత లేకుండా, కన్సల్టెన్సీల ద్వారా కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలు పన్నుతోందని విమర్శించారు. చిత్తూరులో అపోలో సంస్థ ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగిస్తూ కొత్త ఆసుపత్రి నిర్మించకపోవడం, ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజులతో అరకొర వైద్యం అందడం సామాన్యులకు నష్టం కలిగిస్తోందన్నారు. ఈ పీపీపీ మోడల్ విస్తరిస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉందన్నారు. పీడీఎస్యూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ఈ నిర్ణయాలను ఖండిస్తూ 10 కళాశాలల పీపీపీ నిర్ణయాన్ని ఉపసంహరించాలని, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే నిర్ణయాన్ని రద్దు చేయాలని, జీవో 107, 108ను రద్దు చేసి 100% సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేయాలని, 17 కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కూటమి సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# ఉల్లి పంటను ట్రాక్టర్ తో దున్నేసిన రైతు



మన గళం సి బెళగల్: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ మండలం పోల్కల్ గ్రామ రైతు రెండు ఎకరాలలో సాగుచేసిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో ట్రాక్టర్ తో దున్నించాడు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటంకు 1200 రూపాయలు సరిపోవడం లేదని మద్దతు ధర వలన పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని రోజువారి కూలీలకు అధికంగా చెల్లించాల్సి వస్తుందని రైతు ఆవేదన చెందాడు రైతే రాజు అంటారు కానీ నిజంగా రాజు కావాలంటే పరిస్థితులు మారాలని రైతు ఆవేదన చెందాడు

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

తెలుగు జాతికి గాడిచర్ల సేవలు

ఆంధ్రులలో మొట్టమొదటి రాజకీయ ఖైదీగా పేరుపొందిన గాడిచర్ల హరిసర్వోత్తమ రావు (సెప్టెంబర్ 14, 1883 – ఫిబ్రవరి 29, 1960) స్వాతంత్ర్య సమర యోధుడిగా, పత్రికా రచయితగా, సంపాదకులుగా, సాహితీకారుడిగా, గ్రంథాలయోద్యమ నాయకుడిగా ఆయన తెలుగు జాతికి బహుముఖ సేవలు అందించారు. ఆంగ్ల పదం ఎడిటర్‌కు సంపాదకుడు అనే తెలుగు పదాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి.ఎం.ఏ డిగ్రీ పొందిన ఆంధ్రులలో ఆయన రెండవ వారు. 1883 సెప్టెంబర్ 14 న కర్నూలులో భాగీరథీ బాయి, వెంకటరావు దంపతులకు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు జన్మించారు . వారి పూర్వీకులు కడప జిల్లా, సింహాద్రిపురం గ్రామానికి చెందినవారు. వారిది పేద కుటుంబం. కర్నూలు, గుత్తి, నంద్యాలలో ప్రాథమిక, ఉన్నత విద్య చదివారు. ఇంకా చదువుకునే ఆర్థికస్తోమత లేకున్నప్పటికీ, ప్రతిభా పారితోషికాల సహాయంతో 1906లో మద్రాసు లో ఎం.ఏ డిగ్రీ పూర్తి చేసారు. తరువాత రాజమండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతుండగా,1907లో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించారు. రాజమండ్రిలో బిపిన్ చంద్ర పాల్ చేసిన ఉపన్యాస స్ఫూర్తితో విద్యార్థులంతా వందేమాతరం బ్యాడ్జిలు ధరించి తరగతికి వెళ్ళారు. వారికి నాయకుడైన సర్వోత్తమ రావును కళాశాల నుండి బహిష్కరించడమే కాక, ఆయనకు ఎక్కడా ఉద్యోగమివ్వ రాదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. తరువాత ఆయన పత్రికా రంగంలోకి అడుగు పెట్టారు. స్వరాజ్య అనే తెలుగు పత్రికను ప్రారంభించి, బ్రిటిషు పాలనపై విమర్శలు ప్రచురించేవారు. 1908లో తిరునెల్వేలిలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించినపుడు "క్రూరమైన విదేశీ పులి" అనే పేరుతో ఆయన రాసిన సంపాదకీయంపై ప్రభుత్వం కోపించి, ఆయనకు మూడేళ్ళ ఖైదు విధించింది. ఆ విధంగా ఆయన ఆంధ్రులలో ప్రప్రథమ రాజకీయ ఖైదీ అయ్యారు. వెల్లూరు జైలులో, బందిపోట్లు, గజదొంగలూ ఉండే గదిలో ఆయనను బంధించి, అమానుషంగా వ్యవహరించింది, బ్రిటిషు ప్రభుత్వం. జైలు నుండి విడుదల అయ్యాక కూడా ఆయనపై ప్రభుత్వ నిఘా ఉండేది. ప్రజలు ఆయనతో మాట్లాడటానికి కూడా భయపడేవారు. 1914లో బాల గంగాధర తిలక్ యొక్క హోం రూల్ లీగ్కు ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శిగా విస్తృతంగా ప్రచారం చేసారు. 1924లో కాకినాడలో జరిగిన కాంగ్రెసు సభల సమయంలో హిందూస్థానీ సేవా దళ్ ఏర్పాటులో ఆయన ప్రముఖ పాత్ర వహించారు. 1927లో కాంగ్రెసు అభ్యర్థిగా నంద్యాల నియోజక వర్గం నుండి మద్రాసు కౌన్సిల్ కు ఎన్నికయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యునిగా కూడా పనిచేసారు.1930 నుండి రాజకీయ కార్యక్రమాలు తగ్గించుకుంటూ, తనకెంతో ప్రీతిపాత్రమైన గ్రంథాలయోద్యమం వైపు దృష్టి మరల్చారు. ఆంధ్ర గ్రంథాలయ సంస్థకు 1934 నుండి జీవితాంతం అధ్యక్షులుగా ఉన్నారు. గ్రంథాలయ కార్యకర్తలకు, వయోజన విద్యా ఉపాధ్యాయులకు ఉపయోగపడే పుస్తకాలు రచించారు, శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. 1952లో జరిగిన అఖిలపక్ష సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. దాని తరపున రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటించి ఉద్యమాన్ని తీవ్రతరం చేసారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమే కాక, సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కూడా చూసి, 1960 ఫిబ్రవరి 29 న గాడిచర్ల హరి.సర్వోత్తమ రావు మరణించారు. ఆయన స్మారకార్థం విజయవాడలో సర్వోత్తమ భవనం వెలసింది. పత్రికా రచయితగా, సంపాదకులుగా, పుస్తక రచయితగా ఆయన చేసిన కృషి బృహత్తర మైనది. తెలుగుతో పాటు ఇంగ్లీషు, తమిళం, మరాఠీ మొదలైన భాషలు కూడా ఆయనకు వచ్చేవి. ఎం.ఏ చదివే రోజుల్లోనే మొదలైన ఆయన సాహితీ వ్యాసంగం, జీవితాంతం కొనసాగింది. ఎన్నో కొత్త పదాలు సృష్టించారు. ప్రముఖ దినపత్రిక ఆంధ్ర పత్రికకు ఆయన తొలి సంపాదకులుగా, 1916 నుండి 1918 వరకు సంపాదకుడుగా ఉన్నారు. ది నేషనలిస్ట్, మాతృసేవ, ఎడల్ట్ ఎడ్యుకేషన్ రివ్యూ, కౌముది, ఆంధ్రవార్త అనే పత్రికలకు కూడా సంపాదకత్వం నిర్వహించారు. మహిళల సమస్యలు పరిష్కరం కోసం " సౌందర్యవల్లి " అనే పత్రిక నడిపారు. మద్రాసు గ్రామ పంచాయితీ అనే పత్రిక యొక్క తెలుగు, తమిళ, ఇంగ్లిషు ప్రతులకు సంపాదకుడిగా ఉన్నారు. సంపాదకుడు, భావకవిత్వం అనే పదాలను పరిచయం చేసింది కూడా ఆయనే. జి.హెచ్.ఎస్ పేరుతో హిందూ పత్రికకు వ్యాసాలు రాసారు. స్పిరిట్యువల్ స్వదేశీ నేషనలిజం అనే పుస్తకం రాసారు. ఆయన రాసిన శ్రీరామ చరిత్ర అనే పుస్తకాన్ని 11 వ తరగతికి ఉపవాచకంగా ప్రభుత్వం తీసుకున్నది. ఆయన రచించిన పౌరవిద్య అనే పుస్తకాన్ని మద్రాసు ప్రభుత్వం 1 నుండి 6 తరగతుల వరకు పాఠ్య పుస్తకంగా నిర్ణయించింది. వయోజన విద్య అనే తెలుగు పుస్తకాన్ని రచించారు. ఆయన వ్రాసిన అబ్రహాము లింకను చరిత్ర (1907) అనే పుస్తకాన్ని కొమఱ్ఱాజు వెంకటలక్ష్మణరావు సంకలించి విజ్ఞాన చంద్రికా గ్రంథమాలలో భాగంగా ప్రచురించారు. రాయలసీమ కు ఆ పేరు పెట్టింది ఆయనే. 1928లో కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో రాయలసీమ పేరును గాడిచర్ల, చిలుకూరు నారాయణ రావు చేసిన సూచనతో ఏకీభవించి ఆ పేరు పెట్టారు.

# గిరిజన హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అనంతరత్నం, గిరిజన సంఘాల చైర్మన్ రామస్వామి, లంబడా జాతీయ అధ్యక్షులు యోగేష్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ మైదాన ప్రాంత గిరిజనులకు అన్యాయం జరుగుతోందని,మైదా న ప్రాంత గిరిజనులకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరఫున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. గిరిజన హక్కుల సంరక్షణకు సంగటితంగా మనమంతా కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.



# రైతులకు అండగా నిలువాలి



– జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

మనగళం, కర్నూలు సిటీ : రైతులకు అనునిత్యం సొసైటీల అధ్యక్షులు అందుబాటులో ఉంటూ వారికి కావలసిన సౌకర్యాలు కల్పించి అండగా నిలువాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. స్థానిక హెరిటల్ కె. ఫర్చ్యూన్ హాల్ నందు జిల్లా కేంద్రసహకార బ్యాంక్ చైర్మన్ డి. వి ష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. కర్నూలు, నంద్యాల జిల్లాల టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్, ఉమ్మడి కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు ఎర్రసాని నాగేశ్వరరావు యాదవ్తో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన వివిధ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంక్ అధికారులు, కార్యదర్శులు సమావేశానికి హాజరై వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విష్ణవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 99 సొసైటీలకు గాను కేవలం 46 సొసైటీ లలో మాత్రమే ఇప్పటి వరకు రికవరీ చేయబడిందనీ, 53శాతం రికవరీ చేయాల్సి ఉందన్నారు. దాదాదాపు రూ. 550 కొట్ల వరకు బకా యిలు ఉన్నాయనీ, వాటిని వీలైనంత తొందరలో రికవరీ చేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. సొసైటీలకు సొంత భవనాల నిర్మాణం, లాకర్ సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మన బ్యాంకు అన్ని బ్యాంకులకంటే తక్కువగా వడ్డీకే రుణసౌకర్యము ఇస్తున్నందున మహిళా సంఘాలతో మాట్లాడి తగిన లొన్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం 12 మంది శాసనసభ్యులు, ఇద్దరు పార్లమెంట్ సభ్యులు ఎంతో నమ్మకముతో పార్టీకి అంకిత భావంతో పనిచేసిన నాయకులను పి.ఎ సి. యస్. అధ్యక్షులుగా ఎం పిక చేయడం జరిందన్నారు. నామినేట్ కాబడిన అధ్యక్షులంతా మీ సొసైటీల పరిధి లోని రైతాంగానికి తగిన సహాయ సహకారాల అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. త్వరలో ఎన్నికలు జరుగనున్నందున ఇప్పటి నుండి మీరు మీ సొసైటీ పరిధిలోని సభ్యులతో సత్ సంభందాలు కలిగి ఉంటూ వారికి తగిన రుణ సౌకర్యము, పర్టిలైజర్స్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెండింగ్ బకాయిల విషయంలో కూడా చొరవతీసుకొని వీలైనంతమేరకు రికవరీ చేసేందుకు కృషి చేయాలన్నారు. గత వైసీపీ ప్రభత్వ హయాంలో చైర్మన్లుగా ఉన్న వారు తమ అనుచరులకు ఉపకరించేలా బ్యాంకు నుండి లబ్దిచేకూర్చారని, దీంతో 50 శాతం కూడా వసూలు కాలేదని ఆరోపించారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 8,122 కేసులకు పరిష్కారం

మనగళం, కర్నూలు సిటీ : జాతీయలోక్ అదాలత్, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 8,122 కేసులు పరిష్కారం అయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణలో నష్టపోయిన 60 మంది రైతుల వారసులకు రూ. 83,96,374 నష్టపరిహారాన్ని జిల్లా జడ్జి చేతుల మీదుగా అందజేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 20 బెంచీలను ఏర్పాటు చేసి 8,122 కేసులను పరిష్కరించామని తెలిపారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, సిబిఐ కోర్టు జిల్లా జడ్జి శోభా రాణి, కర్నూలు బార్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ మరియు జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, కోర్టుమానిటరింగ్ సి ఐ. రామానాయుడు, న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.




# ముజఫర్ నగర్ లో కార్డెన్ సెర్చ్

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఈ సంధర్బంగా శనివారం కర్నూల్ డీఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాలుగో పట్టణ సిఐ విక్రమసింహ, ఎస్సైలు మోహన్ కిషోర్ ,గోపీనాథ్ ,రామ మునయ్య , పోలీసు సిబ్బంది కలిసి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజఫర్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక వ్యక్తుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 4 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరూ చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని పోలీసులు స్థానికులకు సూచించారు.



# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం


మనగళం, కర్నూలు క్రైం : రోడ్డు భద్రతపై ప్రతి శనివారం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ మేరకు పోలీసులు శనివారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదన్నారు. డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



# టీబీఎం విధానానికి స్వస్తి డ్రిల్లింగ్-బ్లాస్టింగ్ పద్ధతిలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు

మనగలం : సాంకేతిక సమస్యల దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్బీసీ) సొరంగ మార్గం తవ్వకంలో మిగిలిన పనిని సంప్రదాయ డ్రిల్లింగ్-బ్లాస్టింగ్ పద్ధతి(డీబీఎం)లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం) పద్ధతికి స్వస్తి పల కాలని నిర్ణయం తీసుకుంది. నిర్మాణ సంస్థ సూచనతోపాటు టీబీఎంతో మిగతా పని పూర్తి చేయడానికి ఉన్న సాంకేతిక సమస్య లను పరిగణనలోకి తీసుకొని ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, టీబీఎం ద్వారా తవ్వకా నికి ఇచ్చే మొత్తాన్ని డీబీఎంలో పని చేయడా నికి ఇవ్వాలని నిర్మాణ సంస్థ కోరగా.. దీనిపై తర్జనభర్జనల అనంతరం నీటిపారుదల శాఖ అంగీకరించినట్లు తెలిసింది. ఒక క్యూబిక్ మీటర్ తవ్వకానికి డీబీఎం పద్ధతి కంటే టీబీఎం ద్వారా నాలుగైదు రెట్లు ఎక్కువగా వ్యయమవుతుంది. ఏదేమైనా గతంలో ఇచ్చిన పరిపాలనా అనుమతి మొత్తంతోనే ఏ రకంగా పని పూర్తి చేయడానికి వీలైతే ఆ పద్ధతిలో చేయాలని.. అదనంగా అంచనాలు పెంచడం కుదరదని నిర్మాణ సంస్థకు సర్కారు స్పష్టంచేసినట్లు తెలిసింది. 2005లో ఈ పనికి ఒప్పందం జరిగినప్పుడు డీబీఎం పద్ధతిలో చేయడానికి క్యూబిక్ మీటర్ కు రూ.964గా, టీబీఎం పద్ధతిలో చేయడానికి రూ.4,610గా నిర్ణయించారు. తర్వాత 2021లో ఈ ధర లను సవరించి క్యూబిక్ మీటరు.. తవ్వకా 2 . 5,328, 2 నిర్ణయించారు. . 9,919 ...

అయితే, పెరిగిన ధరలను వర్తింప చేయడం.. స్టీలు, సిమెంటు, డీజిల్కే కాకుండా లేబర్, ఇతర మెటీ రియల్ కు అప్పటి ధరలను అన్వయిస్తూ ఇచ్చిన జీఓ. ఇలా అన్నీ కలిపి క్యూబిక్ మీటర్ తవ్వడానికి రూ. 12 వేలు అయినట్లు నీటిపారుదల శాఖ ప్రభుత్వానికి నివేదించింది. తాజాగా నిర్మాణ సంస్థ మిగిలిన పనిని పూర్తి చేయడానికి క్యూబిక్ మీటర్ తవ్వకానికి రూ. 27,613, లైనింగ్కు రూ.69,965 ఇవ్వాలంటూ మొత్తం రూ.2,486 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇచ్చింది. అయితే, గతంలో సవరించి ఇచ్చిన పరిపా లనా అనుమతిలో రూ.1,602 కోట్లు ఇంకా అందుబా టులో ఉన్నాయని, ఇందులో మొదటి సొరంగమార్గా నికి రూ.1,158 కోట్లు ఉందని, ఈ మొత్తంతో పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించడంతో టన్నెల్ బోరింగ్ మిషన్ పద్ధతిలో కాకుండా డ్రిల్లింగ్-బ్లాస్టింగ్ పద్ధతిలో చేయడానికి నిర్మాణ సంస్థ ప్రతిపాదించగా.. దీనికి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిసింది. ఈ అంశాన్ని శుక్రవారం నీటిపారుదల శాఖ ఉన్నత స్థాయి ఇంజినీ ర్లతో కూడిన స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ (ఎస్.ఎల్. ఎస్.సి.) సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ? జలయజ్ఞంలో భాగంగా 2005లో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగ మార్గం నిర్మాణ పనిని అప్పటి ప్రభుత్వం చేపట్టింది. శ్రీశైలం నుంచి గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించే ఈ పనికి అభయారణ్యంలో సొరంగ మార్గం తవ్వాల్సి ఉండటంతో బ్లాస్టింగ్ ద్వారా చేపట్టడానికి అనుమతి రాదని టన్నెల్ బోరింగ్ మిషన్ వినియోగించి తవ్వేలా చేపట్టారు. ఎస్ ఎల్బీసీ పథకానికి ప్రభుత్వం రూ.2,813 కోట్లతో పరిపాలనా అనుమతి ఇవ్వగా, ఇందులో రెండు సొరంగ మార్గాలు తవ్వే పనిని రూ.1,925 కోట్లకు జయప్రకాశ్ అసోసియేట్స్ దక్కించుకొంది. మొదటి సొరంగ మార్గం 43.5 కి. మీ. టీబీఎం పద్ధ తిలో, రెండో సొరంగ మార్గం 7.25 కి.మీ. డీబీఎం పద్ధతిలో 30 నెలల్లో పూర్తి చేసేలా ఒప్పందం జరి గింది. రెండో సొరంగ మార్గం పని పూర్తయినా.. శ్రీశైలం అభయారణ్యంలో టీబీఎంతో చేసే పనికి అనేక ఆటంకాలు ఎదురయ్యాయి. శ్రీశైలం








నుంచి నీటిని తీసుకొనే వైపు నుంచి ఒక టీబీఎం, బయటకు నీళ్లు వచ్చే వైపు ఇంకో టీబీఎం సొరంగాన్ని తొలిచే పనిని మొదలు పెట్టాయి. మధ్యలో టీబీఎం బోరింగ్లు దెబ్బతినడం, శ్రీశైలానికి వరద వచ్చినప్పుడు సొరంగంలోకి నీళ్లు రావడం.. ఇలా పలు కారణాలతో జాప్యం జరిగింది. ఈ పనిని పూర్తి చేయించడానికి ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం, తర్వాత తెలంగాణలో గత ప్రభుత్వం మూడు దఫాలు ప్రత్యేక అడ్వాన్సులు ఇవ్వడం, విద్యుత్తు ఛార్జీలు చెల్లించలేకపోయినా మినహాయింపు ఇవ్వడం లాంటివి చేసినా నిర్మాణ సంస్థ పనిని పూర్తి చేయలేక చేయలేకపోయింది. పని జరిగిన కాలం కంటే నిలిచి పోయిన కాలమే ఎక్కువ. ఇప్పటివరకు ఆరుసార్లు

**నిర్మాణ గడువును పొడిగించారు.**

2021 సెప్టెంబరులో అప్పటి ప్రభుత్వం అంచనా లను సవరించి క్యూబిక్ మీటర్ కు ఇచ్చే ధరను రూ. 5,328.16కు పెంచింది. దీంతోపాటు పెరిగిన ధరలు, అదనంగా లేబర్, మెటీరియల్కు చెల్లించేందుకు ఇచ్చిన జీఓ 146 ప్రకారం రూ.740.80 కోట్ల చెల్లింపు. . ఇలా అన్నీ కలిపి రూ.4,658.8 కోట్లతో 2023లో సవరించిన పరిపాలనా అనుమతి ఇవ్వాలని నిర్ణయిం చింది. అయితే, తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రివర్గం ఆమోదంతో ఈ మొత్తానికి పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో సొరంగంలో ప్రమాదం జరిగే సమయానికి శ్రీశైలం వైపు నుంచి 13.954 కి. మీ. బయట వైపు నుంచి 20.435 కి.మీ. పని జరిగింది. తిరిగి పనిని ప్రారంభించడంపై గత ఆరు నెలలుగా ప్రభుత్వం కసరత్తు చేసినా ఓ కొలిక్కి రాలేదు. నిర్మాణ సంస్థ మిగిలిన 9.11 కి.మీ. పని పూర్తి చేయడానికి రూ.2,486 కోట్లతో ప్రతిపాదన ఇచ్చింది. అయితే, మళ్లీ టీబీఎం యంత్రాలు బాగు చేసి పని ప్రారంభించడానికి ఉన్న సమస్యలను పరి గణనలోకి తీసుకొని డీబీఎం పద్ధతిలో చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పద్ధతిలో పని చేయా లంటే పర్యావరణ అనుమతులు, బ్లాస్టింగ్ చేసిన తర్వాత ఆ మెటీరియల్ను బయటకు తేవడం లాంటి అంశాలు ఉంటాయి.

# హంద్రీ నదికి జలకళ నదిని చూసేందుకు తరలివచ్చిన చిన్నారులు మహిళలు







మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె సంజీవయ్య సాగర్ ప్రాజెక్టులో వరద ప్రవాహం కొనసాగుతుండటంతో ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 4.5 టీఎంసీలు కాగా శుక్రవారం 3.8 టీఎంసీలు నీటి నిల్వ ఉంది 15 క్యూసెక్కుల ఇంఫ్లోతో వరద ముప్పు పెరుగుతుంది అని టిడిపి చైర్మన్ మల్లికార్జున గౌడ్, కోడుమూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు ఆధ్వర్యంలో అధికారులు రెండు గేట్లు ఎత్తి 2000 క్యూసెక్కుల నీటిని దిగువ హంద్రీ కు విడుదల చేశారు ప్రాజెక్టు దిగువున ఉన్న హందిరీనది జలకళను సంతరించుకుంది ఈ నీటి ప్రవాహాన్ని చూడటానికి మహిళలు చిన్నారులు వచ్చి తిలకించారు

# బండారు దత్తాత్రేయను కలిసిన షేక్ ఖలీఫా తుల్లా బాషా

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : బీజేపీ జాతీయ నేద, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఆల్ ఇండియా పోర్ట్ ట్రాస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ ఛైర్మన్ షేక్ ఖలీఫా తుల్లా బాషా మర్యాదపూర్వకముగా కలశారు. ఆయన ఆశీర్వాదం అందుకున్నారు. గత 30 సంవత్సరాల క్రితం బండారు ఆశీర్వాదంతో బీజేపీలో చేరినప్పటి నుంచి అంచెంచాలుగా ఎదిగిన షేక్ ఖలీఫా తుల్లా బాషా ఆల్ ఇండియా పోర్ట్ ట్రాస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ ఛైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బండారును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. పోర్ట్ వర్కర్స్ కు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వీర వెంకట నాగార్జున, బీజేఎంసీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇమ్మమ్, షేక్ సఫిల్లా తదితరులు పాల్గొన్నారు.



# సీఐటీయూ కార్యకర్త మృతి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగర పరిధిలోని షరీన్ నగర్ కు చెందిన ఐటీసీ ఆటో స్టాండ్ సీఐటీయూ కార్య కర్త రంగస్వామి (46) శనివారం గుండె పోటుతో మృతి చెందాడు. సీఐటీయూ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్, ఆటో యూనియన్ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి రాధాకృష్ణ, అధ్యక్షులు హుస్సేన్ వలి, సీపీఎం నాయకులు ఏసు, ఆటో యూనియన్ నగర నాయకులు శీను తదితరులు రంగస్వామి నివాసానికి వెళ్లి ఆయన మృత దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చంద్రన్న బీమా కింద సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు అందజేసి పేదలకు అండగా నిలిచేందని ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గుర్తు చేశారు. కూటమి సర్కార్ స్పందించి చంద్రన్న బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుత్తి పెట్రోల్ బంక్ ఐటీసీ ఆటో స్టాండ్డ్ డ్రైవర్లు చంద్ర, పొట్టి రాజు, షారు, రాము, నరసిహా, షరీఫ్, తిమ్మప్ప, రాజు, మౌలలి, దుర్గా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టులో స్వల్పంగా పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం



మన గళం, : దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగింది. శుక్రవారం విడుదల చేసిన గణాంకా, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, ఆగస్టులో రిటైల్ ద్రవ్యోల్బణం 2.07 శాతంగా నమోదైంది. అంతకుముందు నెలలో ఇది 1.61 శాతంగా ఉంది. గతేడాది ఆగస్టులో 3.65 శాతంగా ఉంది. అయితే, ఇప్పటికీ రిటైల్ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) లక్ష్యం పరిధిలోనే ఉంది. సమీక్షించిన నెలలో అధిక ద్రవ్యోల్బణానికి ప్రధానంగా కూరగాయలు, మాంసం, చేపల ధరలు పెరగడమే కారణం. వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) ద్రవ్యోల్బణంలో కీలకమైన ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం −0.69 శాతంగా ఉంది. అంతకుముందు జూలైతో పోలిస్తే ఇది 107 బేసిస్ పాయింట్లు పెరిగింది. ఇదే సమయంలో గ్రామీణ ద్రవ్యోల్బణం జూలైలో 1.18 శాతం నుంచి 1.69 శాతానికి, పట్టణ ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.47 శాతానికి పెరిగింది, అంతకుముందు జూలైలో ఇది 2.10 శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో స్వల్పంగా మెరుగుపడి ఆగస్టులో −0.70 శాతానికి చేరుకుంది. అంతకుముందు జూలైలో ఇది −1.74 శాతంగా నమోదైంది. పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఆగస్టులో −0.58 శాతానికి స్వల్పంగా పెరిగింది. ఆగస్టులో కూరగాయల ధరలు 15.92 శాతం తగ్గాయి. గత నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవడంతో ఆహార ధరలు పెరిగాయి. సెప్టెంబర్లోనూ అవే పరిస్థితులు ఉంటాయనే అంచనాల మధ్య వరి, పత్తి, సోయాబీన్, పప్పుధాన్యాల వంటి పంటలు దెబ్బతినవచ్చు.

# 14 జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం 14 జిల్లాలకు ఎస్పీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ఏడు జిల్లాలకు కొత్త ఎస్పీలను, మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి ఎస్పీలను నియామకం చేపట్టింది. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగనున్నారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా రాహుల్ మీనా, బాపట్ల జిల్లాకు ఉమామహేశ్వర్, నెల్లూరు జిల్లాకు అజితా వేజెండ్ల, తిరుపతి జిల్లాకు సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లాకు ధీరజ్ కునుగిలి, కడప జిల్లాకు నచికేత్, నంద్యాల జిల్లాకు సునీల్ షెరాన్, విజయనగరం జిల్లాకు ఏ.ఆర్.దామోదర్, కృష్ణా జిల్లాకు విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లాకు వకుల్ జిందాల్, పల్నాడు జిల్లాకు డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లాకు హర్షవర్ధన్ రాజు, చిత్తూరు జిల్లాకు తుషార్ డూడి, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్కుమార్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# మంచి సినిమాలు చేస్తే చూడరు

మన గళం, సినిమా : రీసెంట్‌గా ఓ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ను 'టిల్లు స్క్వేర్‌లో మిమ్మల్ని చూసి జీర్ణించుకోలేకపోయాను' అని అభిమాని అనగా.. 'చూసిన తర్వాత జీర్ణించుకోకపోవడానికి ఏముంది. అయినా మీరు రీసెంట్‌గా వచ్చిన పరదా సినిమా చూశారా.. చూడలేదు. టిల్లు లాంటి సినిమాలు జీర్ణించుకోలేకపోయాము, తట్టుకోలేకపోయాము అంటున్నారు.. పరదా లాంటి మంచి సినిమాలు చేస్తే చూడరు. ఆ సినిమా కూడా చూసుంటే సంతోషించేవారు కదా.. మీరు చూడకపోవడం వల్లే పరదా సినిమా సక్సెస్ కాలేదు' అంటూ తెలిపింది అనుపమ. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'పరదా'. ప్రణీత్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న థియేటర్స్‌లోకి వచ్చి మిక్సిడ్ టాక్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండా సడెన్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోస్ సొంతం చేసుకోగా.. ఈ రోజు నుంచి తెలుగుతో పాటు మలయాళంలోకి అందుబాటులోకి తీసుకొచ్చింది.



# అలాంటి వ్యక్తి దొరికితే కచ్చితంగా పెళ్లి చేసుకుంటా..



మన గళం, సినిమా : టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా వరుస చిత్రాల్లో నటిస్తూ ఫుల్ ఫామ్‌లో ఉంది. అలాగే ఐటమ్ సాంగ్స్‌లోనూ స్టార్ హీరోలతో ఆడిపాడి అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. భాషతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఇక తమన్నా భాటియా పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఈ అమ్మడు గత కొద్ది కాలంగా విజయ్ వర్మ తో డేటింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల మనస్పర్థలు రావడంతో బ్రేకప్ చెప్పుకున్నట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. కానీ ఈ విషయంపై తమన్నా అధికారికంగా స్పందించకపోవడంతో ఫ్యాన్స్ అయోమయంలో పడిపోయారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా పెళ్లిపై షాకింగ్ కామెంట్స్ చేసింది. "నేను కచ్చితంగా పెళ్లి చేసుకుంటాను. కానీ ఎవరిని చేసుకుంటాను అనేది ఇంకా డిసైడ్ కాలేదు. నేను పెళ్లి చేసుకుంటే తమన్నా లాంటి భార్య దొరికినందుకు గత జన్మలో ఏదో పుణ్యం చేసి ఉండాలి అని అతను అనుకోవాలి. ఆ విధంగా నేను అతన్ని ప్రేమగా చూసుకుంటా. అతను కూడా నన్ను అలాగే చూసుకుంటాడు అని అనిపించిన వ్యక్తి దొరికితే ఏ మాత్రం లేట్ చేయకుండా పెళ్లి చేసుకుంటా. ఇప్పటికీ అదే ఆలోచనతో ఉన్నా. ఏజ్‌తో సంబంధం లేకుండా నేను పెళ్లి గురించి కొన్ని అంచనాలు పెట్టుకున్నాను" అని చెప్పుకొచ్చింది.

## ఆ వివాదంపై స్పందించిన అనుపర్ణ



మన గళం, సినిమా : బాలీవుడ్ దర్శకురాలు అనుపర్ణ రాయ్ ఇటీవల 82వ వెనిస్ ఫిలిమ్ ఫెస్టివల్ వేడుకల్లో పాల్గొంది. ఇందులో 'సాంగ్స్ ఆఫ్ ఫర్గాటెన్ ట్రీస్' పాటకు అవార్డు గెలుచుకుని అందరి దృష్టిని ఆకర్శించింది. ఈ క్రమంలోనే అనుపర్ణ పలు వివాదాస్పద కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. పాలస్తీనాపై సంచలన స్టేట్‌మెంట్ చేసింది. దీంతో గత కొద్ది రోజులపై అనుపర్ణను ట్రోల్ చేస్తున్నారు నెటిజన్లు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనుపర్ణ పాలస్తీనా విషయంపై క్లారిటీ ఇచ్చింది. "కొంతమంది నా మాటలు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. నేను పాలస్తీనా గురించి మాట్లాడుతున్నానంటే నేను భారతీయురాలిని కాదని అనుకోకండి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతు అన్యాయన్ని ఎత్తి చూపాలన్న ఉద్దేశ్యంతోనే నేను అలా మాట్లాడాను. దేశంలోనో, నేపాల్‌లోనో లేదా మరెక్కడైనా జరుగుతున్న మారణహోమాలపై కూడా నేను స్పందిస్తుంటాను. ఇదే మొదటిసారి కాదు. భారతదేశం సాధించిన విజయాన్ని మీరు సెలబ్రేట్ చేయలేకపోయినా పర్లేదు కానీ చెడుగా రాజకీయం చేయకండి. నేను అసలు రాజకీయవేత్తను కాదు. ఎలాంటి రాజకీయ పార్టీకీ నేను ప్రాతినిధ్యం వహించను. అనురాగ్ కశ్యప్ ఇప్పటి వరకు కలిసి అత్యంత మధురమైన వ్యక్తి. నన్ను పాలస్తీనా గురించి మాట్లాడవద్దని సలహా ఇచ్చారు. కానీ నేను పట్టించుకోలేదు. నన్ను వామపక్షవాదిని అని అనురాగ్ ప్రభావంతోనే మాట్లాడుతున్నాని ఆరోపిస్తున్నారు.

## మంచు విష్ణు ఎమోషనల్ ట్వీట్



మన గళం, సినిమా : టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా నటించిన లేటెస్ట్ మూవీ 'మిరాయ్'. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రంలో మంచు మనోజ్ , శ్రియా శరణ్ కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమాలో తేజ సజ్జా సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది. 'మిరాయ్' మూవీ పాన్ ఇండియా రేంజ్‌లో సెప్టెంబర్ 12న థియేటర్స్‌లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. అయితే ఇందులో మంచు మనోజ్ మహావీర్ లామా పాత్రలో నటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈక్రమంలో.. తాజాగా, మనోజ్ తన తల్లితో సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా తెలుపుతూ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "మిరాయ్ విజయం మా అమ్మ అందరికంటే ఎక్కువ గర్వంగా ఫీల్ అయింది. దీన్ని సాధ్యం చేసినందుకు మీ అందరికీ ధన్యవాదాలు. నా చుట్టూ ఉన్న నా ప్రియమైన వారితో ఇలా సంతోషాన్ని పంచుకోవడం మరింత చిరస్మరణీయంగా ఉండిపోతుంది. ప్రతి సినిమా ప్రేమికుడికి మీరు చూపించే అపారమైన ప్రేమకు నా హృదరపూర్వక ధన్యవాదాలు" అని రాసుకొచ్చాడు. అలాగే తల్లి ఆశీర్వాదం తీసుకున్న వీడియోను షేర్ చేశాడు. కాగా.. గత కొద్ది కాలంగా మంచు ఫ్యామిలీలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందుకే మనోజ్ అందరికీ దూరంగా తన భార్య పిల్లలతో ఉంటున్నాడు. చాలా రోజుల తర్వాత తన తల్లి 'మిరాయ్' విజయం తర్వాత కలిసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు మళ్లీ కలిసిపోవాలని కామెంట్లు చేస్తున్నారు.

# సూర్య సినిమాకు రిలీజ్ కష్టాలు



మన గళం, సినిమా : వరస డిజాస్టర్లతో సతమతమవుతున్న సూర్యకు కంగువ, రెట్రో ఇచ్చిన షాకులు మామూలువి కాదు. కమర్షియల్ గా ప్రూవ్ చేసుకున్న ఇద్దరు పెద్ద డైరెక్టర్లతో చేతులు కలిపితే వాళ్లేమో జీవితంలో మర్చిపోలేని ఫ్లాపులు కానుకగా ఇచ్చారు. దెబ్బకు సూర్య మార్కెట్ రిస్కుతో పడిందనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో తను నటించిన కొత్త సినిమా కరుప్పు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఫాంటసీ టచ్ ఉన్న మాస్ సబ్జెక్టుగా అభిమానుల్లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ డేట్ విషయంలో టీమ్ ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచిత్రం. తొలుత 2026 సంక్రాంతి అనుకున్నారు. కానీ జనవరి 9 జన నాయగన్, జనవరి 14 పరాశక్తి వస్తున్నాయి. వీటి మీదున్న హైప్ తో పోలిస్తే కరుప్పు దరిదాపుల్లో కూడా లేదు. పైగా తెలుగు వెర్షన్ కు పోటీగా రాజా సాబ్, మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, రవితేజ 76 అఫీషియల్ గా రేస్ లో ఉన్నాయి. వీటితో పోటీ పడితే కరుప్పు కారు కింద అప్పడంలా నలిగిపోవడం ఖాయం. అందుకే అంత రిస్క్ ఎందుకులే అని భావించి ఏప్రిల్ 14 వైపు చూస్తున్నారని చెన్నై టాక్. అంటే ఇప్పటి నుంచి ఆరు నెలల పైనే సమయం ఉంటుంది. ఇంకో ట్విస్ట్ ఏంటంటే కోరుకున్న రేట్ కి కరుప్పు ఓటిటి డీల్ జరగలేదట. ఇంకో వైపు మన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య చేస్తున్న సినిమా శరవేగంగా పరుగులు పెడుతోంది. నిజానికి దీన్ని సమ్మర్ లో రిలీజ్ చేయాలని సితార సంస్థ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కరుప్పు కనక ఏప్రిల్ కోరుకుంటే అప్పుడు వెంకీ మూవీని దసరా లేదా దీపావళికి వాయిదా వేయాల్సి ఉంటుంది.

## అమరన్ హీరోది పెద్ద సాహసమే



మన గళం, సినిమా : తెలుగులో అంతకు ముందు ఏమో కానీ అమరన్ రూపంలో సాలిడ్ బ్లాక్ బస్టర్ పడ్డాక శివ కార్తికేయన్ కు ఇక్కడ కూడా మార్కెట్ ఏర్పడింది. అందుకే పెద్దగా హైప్ లేకపోయినా మదరాసిని మంచి రేట్లకే అమ్మారు. సినిమా ఫ్లాప్ కావడం వేరే విషయం. ఏడాది గ్యాప్ తీసుకుని మూవీ చేస్తే ఇలాంటి ఫలితం దక్కడం పట్ల ఫ్యాన్స్ అసంతృప్తితో ఉన్నారు. ఇతని కొత్త చిత్రం పరాశక్తి జనవరి 14 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఈ మేరకు నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటన ఇచ్చింది. అయితే కోలీవుడ్ లో ఈ అనౌన్స్ మెంట్ గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఎందుకంటే పండగ బరిలో విజయ్ జన నాయగన్ ఉంది కాబట్టి.పొలిటికల్ ఎంట్రీకి ముందు విజయ్ చివరి సినిమాగా ప్రచారంలో ఉన్న జన నాయగన్ మీద విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి. అందుకే తనతో క్లాష్ వద్దు లెమ్మని సూర్య, విక్రమ్ లాంటి హీరోలు పోటీకి దిగే రిస్క్ చేయడం లేదు. కానీ శివ కార్తికేయన్ మాత్రం సై అంటూ సవాల్ విసరడం తమిళ సీమలో హాట్ టాపిక్ అయ్యింది. అధికార పార్టీ మీద విమర్శలు చేస్తున్న విజయ్ కు పోటీగా మరో సినిమా వస్తోందంటే ఉదయనిధి స్టాలిన్ చేతిలో ఉన్న రెడ్ జాయింట్ డిస్ట్రిబ్యూషన్ మద్దతు ఆటోమేటిక్ గా పరాశక్తికి వస్తుంది. దీంతో థియేటర్ల విషయంలో టెన్షన్ పడనక్కర్లేదని ట్రేడ్ పండితుల అంచనా. ముఖ్యమైన విషయం మరొకటి ఉంది. పరాశక్తికి తెలుగులోనూ డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే హీరోయిన్ శ్రీలీల, సుధా కొంగర దర్శకత్వం, పీరియాడిక్ సెటప్ లాంటి ఆకర్షణలు చాలా ఉన్నాయి. కానీ ఇక్కడ చిరంజీవి, ప్రభాస్, రవితేజ, నవీన్ పోలిశెట్టి, శర్వానంద్ లు పండగ బరిలో నువ్వా నేనాని తలపడబోతున్నారు.

# సి.యన్ హాస్పిటల్ కర్నూలు మరియు సుమన్ టి.వి వారి సంయుక్త ఆధ్వర్యంలోఉచితవైద్య శిబిరం










మనగలం : సున్నిపెంట : ఈ శిబిరంలో ఈ క్రింది విభాగానికి చెందిన వైద్యులు పాల్గొంటారు మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, ఎముకలకు ఆర్తోపెడిక్ వైద్య నిపుణులు కర్నూలు సి.యన్. హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ యన్.తిలక్ మహేష్ వారిచే ఉచితంగా చూడబడును. మరియు సి.యన్. హాస్పిటల్ గైనకాలజిస్ట్ – ఫెర్టిలిటి స్పెషలిస్ట్ డాక్టర్ ఆర్. శ్రావ్య వారిచే %×ఖ×, ×ఎఖీ, ×జూ×% రియా టెస్టట్యూబ్ బేబి సెంటర్, కర్నూలు తేది: 14-09-2025 (ఆదివారం) సమయం: ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు స్థలం – ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు, సుండిపెంట, శ్రీశైలం ప్రాజెక్ట్, నంద్యాల జిల్లా అన్ని రకముల కీళ్ళవాతం నొప్పులకు చూడబడును కావున శ్రీశైలం, సుండిపెంట, పాతాళగంగ పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవలసిందిగా కోరుచున్నాము.

# మిస్టర్ ఆంధ్ర పోటీలకు తరలి రండి






(మన గళం,కర్నూలు సి.క్యాంప్) : కర్నూలు లోని సి. క్యాంపు ఫిట్నెస్ లాంజ్ జిమ్ యజమాని, కర్నూలు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ మతిన్ అహ్మద్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఆదివారం. సెప్టెంబర్ 21 న భీమవరం లో మిస్టర్ ఆంధ్ర స్టేట్ లెవెల్ బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బాడీ బిల్డింగ్ చేసే అభ్యర్థులు,ఆసక్తి గల యువకులు జిల్లాలో అన్ని ప్రాంతాల వారు భీమవరం లో జరిగే కాంపిటీషన్ లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి, విజేతలుగా నిలిచి కర్నూలు జిల్లాకు మంచి పేరు,ప్రతిష్టలను తీసుకురావాలని జిల్లాలోని బాడీబిల్డర్లకు ఆయన పిలుపునిచ్చారు.

# బుమ్రా బౌలింగ్‌లో ఆయూబ్ 6 సిక్స్‌లు కొడతాడన్న పాక్ మాజీలు

మన గళం : మరో రెండు రోజుల్లో దాయాదుల పోరు జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ మాజీ ఆటగాళ్లు.. నోటికి పని చెప్పారు. తమ ఆటగాళ్లు సత్తాచాటతారని.. భారత్‌ను ఓడిస్తారని జోస్యం చెబుతున్నారు. ఇక ఆ దేశ మాజీ క్రికెటర్ తన్వీర్ అహ్మద్ మరో అడుగు ముందుకేశాడు. పాక్ జట్టులోని 23 ఏళ్ల ప్లేయర్.. బుమ్రా బౌలింగ్‌లో ఆరు బంతుల్లో ఆరు సిక్స్‌లు కొడతానని గొప్పలు చెప్పుకున్నాడు. 'ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పాకిస్థాన్ యువ ఓపెనర్ సయీమ్ ఆయూబ్ ఆరు బంతుల్లో ఆరు సిక్స్‌లు కొడతాడు' అని తన్వీర్ అహ్మద్ సంచలన కామెంట్స్ చేశాడు. అయితే ఈ కామెంట్స్ విన్న నెటిజన్లు.. తన్వీర్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. మ్యాచ్ ప్రారంభానికి ముందే కలలు కనండి.. ఎందుకంటే మ్యాచ్ ప్రారంభమయ్యాక అవి నిజం కావని తెలిసిపోతుంది కదా.. అని ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు. కాగా తన్వీర్ అహ్మద్.. పొడిగిన సయీమ్ ఆయుబ్ వయసు కేవలం 23 ఏళ్లే. రెండేళ్ల క్రితం పాకిస్థాన్ తరఫున డెబ్యూ చేసిన ఈ ప్లేయర్.. తన కెరీర్‌లో ఇప్పటివరకు 42 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 136 స్ట్రైక్ రేట్‌తో 816 రన్స్ స్కోరు చేశాడు. ఇందులో నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే తన్వీర్ అహ్మద్ పొగిడిన సయీమ్ ఆయుబ్.. ఒమన్‌తో మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. బుమ్రా బౌలింగ్‌లు సిక్స్‌లు కొట్టడం ఏమో గానీ.. ఒమన్‌తో మ్యాచ్‌లో తొలి బంతికే ఔట్ అయ్యాడు. ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. దీంతో తన్వీర్‌పై ట్రోల్స్ మరింత పెరిగాయి.



ఇతడేనా బుమ్రా బౌలింగ్‌లో సిక్స్‌లు కొట్టేది అనే ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. ఈ ఓపెనింగ్ బ్యాటర్.. బుమ్రా బౌలింగ్‌లో కనీసం క్రీజులో అయినా నిలబడతాడా? అని ప్రశ్నిస్తున్నారు. నోటికి వచ్చినట్లు కామెంట్లు చేసి.. పరువు పోగొట్టుకోవద్దని హితభోద చేస్తున్నారు. భారత్, పాక్ మ్యాచ్ సెప్టెంబర్ 14న జరగనుంది.

# పాకిస్తాన్‌కు 'అభిషేక్ శర్మ' భయం:

(మన గళం : క్రికెట్ ప్రపంచంలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఒక యుద్ధంలా భావిస్తారు అభిమానులు. అటువంటి ఉత్కంఠభరిత మ్యాచ్ కోసం ఈ రెండు దేశాల అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఆసియా కప్ 2025లో భాగంగా సెప్టెంబర్ 14న ఈ చిరకాల ప్రత్యర్థులు తలపడనున్నారు. ఈ కీలక మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్‌లో భారత జట్టు దూకుడైన ఆటతీరుపై తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రత్యేకించి యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ తీరు ఇప్పుడు పాక్ క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.యూఏఈతో జరిగిన ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో భారత జట్టు కేవలం 27 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే, ఈ విజయం కంటే ఎక్కువగా అభిషేక్ శర్మ దూకుడు చర్చకు దారితీసింది. ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్ అయిన అభిషేక్.. తొలి బంతినే సిక్సర్‌గా మలిచి తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. 16 బంతుల్లో 30 పరుగులు చేసినప్పటికీ, అతని ప్రతి షాట్ పాక్ బౌలర్లకు ఒక హెచ్చరికలా కనిపించింది. పాకిస్థాన్‌లోని పలు టీవీ షోలలో మాజీ క్రికెటర్లు అభిషేక్ శర్మ బ్యాటింగ్ గురించి చర్చించుకోవడం, భారత జట్టు దూకుడును చూసి ఆందోళన చెందడం ఆశ్చర్యపరిచింది.ఒక పాకిస్థాన్ టీవీ షోలో యాంకర్.. "టీమిండియా అంటే భయపడుతున్నారా?" అని ప్రశ్నించేంతగా అక్కడ భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరో షోలో పాక్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ మాట్లాడుతూ.. అభిషేక్ శర్మ దూకుడుకు కారణాన్ని విశ్లేషించారు. ఒక ఆటగాడికి పూర్తి స్వేచ్ఛ ఇస్తేనే అతనిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, అందుకే భారత జట్టు యువ ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శనను రాబట్టగలుగుతుందని మాలిక్ వివరించారు. రెండు మ్యాచ్‌లు విఫలమైతే మూడో మ్యాచ్‌లో ఉంటాడో లేదో తెలియని పరిస్థితిలో ఆటగాడు ఎప్పుడూ అత్యుత్తమంగా ఆడలేడని మాలిక్ తమ దేశ జట్టును పరోక్షంగా విమర్శించారు. భారత్‌లో ఆటగాళ్లకు వారి స్థానం గురించి భయం ఉండదని, అందుకే వారు స్వేచ్ఛగా, దూకుడుగా ఆడగలుగుతున్నారని మాలిక్ పేర్కొన్నారు. పాకిస్థాన్లో ప్రతిభ ఉన్నా, ఆటగాళ్లు తమ స్థానం గురించి ఆలోచించడం వల్ల ఒత్తిడికి గురవుతారని, ఇది వారి ఆటతీరుపై ప్రభావం చూపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ జట్టు వ్యవస్థలో చాలా మార్పులు రావాలని, యువకులకు ప్రోత్సాహం, ఆత్మవిశ్వాసం కల్పించాలని షోయబ్ మాలిక్ గట్టిగా నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి.

# పాక్ మ్యాచ్‌పై క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ

(మన గళం : పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి ఆసియాకప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ జరగనుంది. అయితే ఉగ్రవాదులను తయారు చేసే పాకిస్థాన్‌తో వ్యాపార, క్రీడా సంబంధాలకు ముగింపు పలకాలనే డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి.దీంతో భారత్, పాక్ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. కాగా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో భాగంగా ఇటీవల ఇండియా ఛాంపియన్స్ జట్టు.. పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసింది. లీగ్ దశలో ఓసారి.. సెమీఫైనల్‌లో మరోసారి ఇదే రిపీట్ చేసింది. తాను పాక్‌తో ఎట్టిపరిస్థితుల్లోనూ ఆడబోమని శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్ లాంటి మాజీ ప్లేయర్లు తేల్చిచెప్పారు.ఇక ఆసియాకప్ 2025లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను సైతం బాయ్‌కాట్ చేయాలని చాలా మంది మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. కానీ బీసీసీఐ మాత్రం భారత ప్రభుత్వ సూచనలు పాటిస్తామని ముందు నుంచీ చెబుతోంది. ఇటీవల కేంద్రం ప్రభుత్వం ఈ విషయంపై స్పందించింది. ద్వైపాక్షిక సిరీస్‌లో ఆడేందుకు అనుమతి లేదని.. కానీ ఐసీసీ ఈవెంట్స్, ఆసియాకప్ లాంటి టోర్నీలో తటస్థ వేదికల్లో పాక్‌తో మ్యాచ్ ఆడితే ఇబ్బంది లేదని చెప్పింది. దీంతో ఆసియాకప్‌లో భారత్–పాక్ మ్యాచ్‌కు మార్గం సుగమం అయింది. మరో రెండు రోజుల్లో దుబాయ్ వేదికగా దాయాదుల పోరు జరగనుంది. ఈ నేపథ్యంలో బాయ్‌కాట్ డిమాండ్‌ల మధ్య భారత క్రికెట్ జట్టు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ స్పందించారు. ఆసియాకప్‌లో టీమిండియా.. అన్ని మ్యాచ్‌లు ఆడుతుందని స్పష్టం చేశారు. అది పాకిస్థాన్ అయినా ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు. భారత ఆటగాళ్లు ప్రస్తుతం ఈ మ్యాచ్‌పైనే ఫోకస్ పెట్టారని వ్యాఖ్యానించారు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఇప్పుడే కాదని.. ఎప్పుడైనా ఉత్కంఠ ఉంటుందని సితాన్షు కొటక్ చెప్పారు. ఈ ప్రకటనతో దాయాదుల మ్యాచ్ కచ్చితంగా జరుగుతుందని టీమిండియా స్పష్టం చేసినట్లయింది. ఆసియాకప్‌లో తమ తొలి మ్యాచ్‌లో భారత్.. యూఏఈని చిత్తు చేసింది. రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. ఆదివారం రాత్రి 8 గంటలకు దుబాయ్ వేదికగా టీమిండియా, పాకిస్థాన్ తలపడనున్నాయి.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310